క్లుప్తంగా

నేడు అయ్యప్ప జన్మదిన వేడుకలు

శ్రీకాకుళం కల్చరల్: బలగ అయ్యప్పస్వామి దేవాలయంలో బుధవారం స్వామివారి జన్మన క్షత్రమైన ఉత్తరఫల్గుణి సందర్భంగా జన్మదిన వేడుకలు నిర్వహిస్తున్నట్లు ఆలయ అధ్యక్ష, కార్యదర్శులు రెడ్డి చిరంజీవులు, దానేటి రాజారావు ఒక ప్రకటనలో తెలిపారు. స్వామి వారికి అభిషేకాలు, అర్చనలు, ప్రత్యేక అలంక రణలు ఉంటాయని పేర్కొన్నారు. మధ్యాహ్నం అన్నప్రసాద వితరణ ఉంటుం దని తెలిపారు.

భద్రమ్మతల్లికి విశేష పూజలు



అలంకరణలో భద్రమ్మతల్లి

శ్రీకాకుళం కల్చరల్: బలగలోని భద్రమ్మతల్లి ఆలయంలో మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు విచ్చేసి అమ్మవారికి ముగ్రాట్లు సమర్పించారు.

శక్తిపథ ఆంజనేయుడికి ప్రత్యేక పూజలు



పూజలందుకుంటున్న శక్తిపథ ఆంజనేయస్వామి

శ్రీకాకుళం కల్చరల్: గుజరాతిపేటలోని జగన్నా థస్వామి ఆలయంలో శక్తిపథ ఆంజనేయస్వా మికి మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. అర్చకులు పెంట సోదరుల ఆధ్వర్యం లో స్వామివారికి అష్టోత్తరశతనామాలతో పూజలు చేశారు.

చలివేంద్రం ఏర్పాటు



చలివేంద్రాన్ని ఏర్పాటు చేసిన దృశ్యం

జి.సిగడాం: శ్రీకాకుళం–రాజాం ప్రధాన రహదారి వాండ్రంగి కూడలి వద్ద చలివేం ద్రాన్ని మంగళవారం ఏర్పాటు చేశారు. సర్పం చ్ సాకేటి నాగరాజు, వైఎస్సార్‌సీపీ నాయ కులు బూరాడ వెంకటరమణ, సనపల త్రినాథ రావు, కర్రి వైకుంఠేశ్వరరావు, బుడారి లక్ష్మణ రావు ప్రారంభించారు. వేసవిలో ఈ మార్గంలో ప్రయాణించే వారు దాహం బారిన పడకుండా చలివేంద్రం ద్వారా అందించే నీటితో సేదతీరా లన్నారు. పంచాయతీ కార్యదర్శి వడగ గౌరీశం కరావు, గంటా అప్పన్నదొర, కొండపల్లి మధు, లోపింటి రమణ, సచివాయల సిబ్బం ది, వలంటీర్లు పాల్గొన్నారు.


బాబూ జగ్జీవన్‌రావుకు ఘననివాళి



జగ్జీవన్‌రావుకు నివాళులర్పిస్తున్న వర్సిటీ అధికారులు

ఎచ్చెర్ల క్యాంపస్: దేశ మాజీ ఉపప్రధాని, భారతరత్న బాబూ జగ్జీవన్‌రావుకు డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విశ్వవిద్యాలయంలో మంగ ళవారం ఘనంగా నివాళులర్పించారు. బుధ వారం జగ్జీవన్‌రావు జయంతి కావటంతో వర్సి టీలో వీసీ నిమ్మ వెంకటరావు, రిజిస్ట్రార్ సీహెచ్‌ఏ రాజేంద్ర ప్రసాద్ ఆయన చిత్రపటా నికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. దేశ అభ్యున్నతికి చేసిన కృషిని కొనియాడారు.

క్యాన్సర్ బాధితురాలికి ఆర్థిక సాయం



ఆర్థిక సాయం అందిస్తున్న ఉపాధ్యాయులు, విద్యార్థులు

వజ్రపుకొత్తూరు: మండలంలోని బెండి గ్రామా నికి చెందిన అల్లాడ మహాలక్ష్మి కొద్దిరోజులుగా క్యాన్సర్ వ్యాధితో బాధపడుతోంది. ఈమె దీన స్థితిపై సాక్షిలో ప్రచురితమైన కన్నీటి కథ కథ నానికి హుకుంపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు స్పం దించారు. మంగళవారం బెండి గ్రామానికి వెళ్లి బాధితురాలికి రూ.5 వేలు ఆర్థిక సాయం అం దించారు.

మహిళల ఆర్థికాభ్యున్నతికే 'ఆసరా'

- కేంద్ర ప్రభుత్వం పరిధిలో ధరల పెంపు అంశం
- ఆసరా చెక్కుల పంపిణీలో మంత్రి ధర్మాన ప్రసాదరావు



మహిళా సంఘాలకు చెక్కు అందిస్తున్న మంత్రి ధర్మాన ప్రసాదరావు

శ్రీకాకుళం (పీఎన్‌కాలనీ): ఇంటిని సక్రమంగా తీర్చి దిద్ది కుటుంబాన్ని సన్మార్గంలో నడిపించే శక్తి మహిళ లకే ఉందని రాష్ట్ర రెవెన్యూ, స్టాంప్స్ అండ్ రిజిస్ట్రే షన్స్ శాఖ మంత్రి ధర్మాన ప్రసాదరావు అన్నారు. శ్రీకాకుళం నగరంలోని ఏపీఎస్ఎమ్ స్కూల్‌లో కమి షనర్ చల్లా ఓబులేసు ఆధ్వర్యంలో మంగళవారం వైఎస్సార్ ఆసరా చెక్కుల పంపిణీ నిర్వహించారు. పీఎన్‌కాలనీ, గుజరాతిపేట, ఫాజుల్‌బాగ్‌పేట, హయాతినగర్ పరిధిలోని మహిళా సంఘాల సభ్యులు హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి ధర్మాన మాట్లాడుతూ మహిళలకు ఆర్థికంగా చేయూ తనిచ్చేందుకు 'ఆసరా' అమలు చేస్తున్నట్లు చెప్పా రు. చంద్రబాబునాయుడు అబద్ధపు హామీలిచ్చి మహిళల్ని నట్టేట ముంచేశారని, ప్రజాసంకల్పయా త్రలో ఇచ్చిన మాట ప్రకారం క్రమం తప్పకుండా ఆసరా వంటి పథకాలు అమలు చేస్తున్న ఘనత సీఎం జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. వం టింటికే పరిమితం చేసిన తరం నుంచి మహిళలను చైతన్యవంతులుగా తయారుచేసిన ప్రభుత్వం వైఎ స్సార్‌సీపీ అని పేర్కొన్నారు. ఇప్పటికే మూడు విడతల్లో డ్వాక్రా రుణాలను చెల్లించామని, మరో విడత మాత్రమే మిగిలి ఉందన్నారు. ఇంటి నిర్వహ ణలో ఆర్థిక క్రమశిక్షణను పాటించే ఇల్లాలికి మరింత చేయూతనిచ్చేందుకు అమ్మఒడి లాంటి పథకాలకు రూపకల్పన చేసి, డ్రాపౌట్ల నివారణకు కృషి చేస్తు న్నట్లు తెలిపారు. ధనవంతుల పిల్లలతో సమానంగా పేదల పిల్లలు చదువుకోవాలన్న ఆకాంక్షతో నాణ్య మైన విద్య, జగనన్న గోరు ముద్దలో భాగంగా షోష కాహారం అందిస్తున్నామన్నారు. పెట్రోలు, డీజిల్, గ్యాస్ ధరలు పెంపు, నియంత్రణ కేంద్ర ప్రభుత్వ పరిధిలో ఉంటుందని స్పష్టం చేశారు. 2014లో అధి కారం చేపట్టిన చంద్రబాబు ఇచ్చిన హామీలను తుం గలో తొక్కేసి ప్రజల్ని మోసగించారన్నారు. 2014 నుంచి 2019 వరకు స్వయంశక్తి సంఘాల మహిళలు బ్యాంక్ మెట్లు ఎక్కాలంటే భయపడేవారని, సీఎం జగన్ అధికారంలోకి వచ్చాక సంబంధిత సమస్యను పరిష్కరించామన్నారు. ఇదంతా మీరు జగన్‌కు అధికారం ఇవ్వడం వల్లే సాధ్యమైందన్నారు. అనం తరం మెప్మా ఆధ్వర్యంలో గుప్పెడు బియ్యం కార్య క్రమం కింద నిరుపేదలకు 25 కేజీల బియ్యాన్ని అందించారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ నర్తు రామా రావు, మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్లు పైడిశెట్టి జయం తి, ఎం.వి.పద్మావతి, చల్లా అలివేలుమంగ, యువ నేత ధర్మాన రామ్‌మనోహర్‌నాయుడు, దానేటి శ్రీధర్, పైడి రాజారావు, అంధవరపు సంతోష్, సాధు వైకుంఠంరావు, కోణార్క్ శ్రీను, గుంట జ్యోతి, పైడి మహేశ్వరరావు, టంకాల బాలకృష్ణ, బొడ్డేపల్లి పద్మజ, కనపల తేజ, సీపాన రామారావు, పి.సుగుణారెడ్డి, ఊన్న నాగరాజు పాల్గొన్నారు.



నిరుపేదలకు బియ్యం అందిస్తున్న మంత్రి



ఆసరా కార్యక్రమానికి హాజరైన మహిళలు

కళింగపట్నంలో..

గార: కళింగపట్నం సచివాలయం వద్ద మంగళ వారం జరిగిన వైఎస్సార్ ఆసరా చెక్కుల పంపిణీలో కేంద్ర మాజీ మంత్రి కిల్లి కృపారాణి మాట్లాడుతూ చంద్రబాబు మహిళా సంఘ సభ్యులను మోసం చేశారన్నారు. సీఎం జగన్ మాత్రం మహిళలకు అం డగా ఉన్నారని చెప్పారు. విలువలతో కూడిన రాజకీయం ధర్మాన సొంతమన్నారు. జిల్లాను అభి వృద్ధి చేసేందుకు అనుభవం చాలా ముఖ్యమన్నారు. వంశధార ఫేజ్–2 పనుల కోసం రూ. 950 కోట్లు మంజూరు చేయించారన్నారు. గార ప్రాంతంలో 12 వేల ఎకరాకు సాగునీరు తెచ్చినట్లు గుర్తు చేశారు. అంతకుముందు మంత్రి ధర్మాన ప్రసాదరావు మాట్లాడారు. కార్యక్రమంలో యువనేత ధర్మాన రామ్‌మనోహర్ నాయుడు, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ గొండు కృష్ణమూర్తి, బొడ్డేపల్లి పద్మజ, పీస శ్రీహరిరావు, పీస గోపి, వైస్ ఎంపీపీలు అరవల రామకృష్ణ, అంధవరపు బాలకృష్ణ, కెప్టెన్ ఎర్రన్న, సర్పంచ్‌లు తమ్మిన మౌనికారాణి, బి.లలిత, మార్పు పృథ్వీరాజ్, తెలుకోటి అప్పారావు, బి.ఎ ర్రన్న, వమరవల్లి ఉదయభాస్కరరావు, యాళ్ల నారా యణమూర్తి, మళ్ల నర్సింహమూర్తి, జల్లు గౌరిపతి నాయుడు తదితరులు పాల్గొన్నారు.

పేదల ముఖాల్లో చిరునవ్వే సీఎం జగన్ లక్ష్యం

- ఎచ్చెర్ల ఎమ్మెల్యే కిరణ్‌కుమార్
- గుంటుకుపేటలో 'గడప గడపకు మన ప్రభుత్వం'



మహిళకు బుక్‌లెట్‌ను అందజేస్తున్న ఎమ్మెల్యే కిరణ్‌కుమార్

లావేరు: పేదల ముఖాల్లో చిరునవ్వు చూడాలన్నదే లక్ష్యంగా సీఎం వైఎస్ జగన్‌మోహనరెడ్డి పాలన సాగిస్తున్నారని ఎచ్చెర్ల ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్ అన్నారు. గుంటుకుపేట గ్రామంలో 'గడప గడపకు మన ప్రభుత్వం' కార్యక్రమాన్ని మంగళవారం సాయంత్రం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరించారు. అలాగే చేకూరిన లబ్ధిని తెలియజేసే బుక్‌లెట్లను అందజే శారు. ఏమైనా సమస్యలు ఉన్నాయా అని అడిగితె లుసుకున్నారు. అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథ కాలను వలంటీర్లు, సచివాలయ ఉద్యోగుల ద్వారా ప్రజలకు చేరువ చేస్తున్నామన్నారు. అందరి సం క్షేమం కోసం పని చేస్తున్న ముఖ్యమంత్రి జగన్‌కు అండగా నిలవాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో మండల పరిషత్ ప్రత్యేకాహ్వానితుడు రొక్కం బాల కృష్ణ, జెడ్పీటీసీ సభ్యుడు మీసాల సీతన్నాయుడు, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు దన్నాన రాజినా యుడు, ప్రధాన కార్యదర్శి దేశెట్టి తిరుపతిరావు, మండల ఉపాధ్యక్షుడు గొర్లె సూర్యప్రకాష్, సర్పం చ్‌ల సంఘం మండల అధ్యక్షుడు షేక్‌చాన్‌బాషా, జేసీఎస్ మండల ఇన్‌చార్జి మీసాల శ్రీనివాసరావు, ఎఫ్ఎస్‌సీఎస్ మాజీ అధ్యక్షుడు బొంతు సూర్యనారా యణ, గుంటుకుపేట ఉప సర్పంచ్ కూనపు పోలీస్, పార్టీ స్థానిక నాయకులు కొన్ని పరసయ్య, సత్యం, గోపి, పలు పంచాయతీల సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు పాల్గొన్నారు.

మంత్రి ధర్మానను కలిసిన విద్యుత్ యూనియన్ నేతలు



మంత్రితో వైఎస్సార్ విద్యుత్ ఎంప్లాయిస్ యూనియన్ నేతలు

శ్రీకాకుళం రూరల్: రాష్ట్ర రెవెన్యూ, రిజిస్ట్రేషన్లు, స్టాంపుల శాఖ మంత్రి ధర్మాన ప్రసాదరావును ఇటీ వల ఎన్నికైన వైఎస్సార్ విద్యుత్ ఎంప్లాయిస్ యూనియన్ కార్యవర్గ సభ్యులు మంగళవారం పెద పాడులోని క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వ కంగా కలిశారు. నూతన కార్యవర్గానికి మంత్రి ధర్మాన శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో యూనియన్ నేతలు ఎస్.రామారావు, కె.శ్రీనువాస రావు, బెండి సూర్యారావు, తిరుపతిరావు తదిత రులు పాల్గొన్నారు.

రెండు పూటలా పనిచేస్తే ఉపాధి గిట్టుబాటు



మాట్లాడుతున్న డ్వామా పీడీ జి.వి.చిట్టిరాజు

గార: రెండు పూటలా ఉపాధి పనిచేసి పూర్తిస్థా యిలో వేతనం పొందాలని డ్వామా పీడీ జి.వి.చి ట్టిరాజు అన్నారు. మంగళవారం తూలుగు పంచా యతీలో అమృత్ సరోవర్ ట్యాంకు పనులను పరిశీ లించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వలసల నివారణ, సుస్థిర పనుల సృష్టి ఉపాధి పనిలో భాగమేనన్నారు. వేతనదారులు సొంత పనుల్లా భావించాలని, అప్పుడే ఆశించిన ఫలితం పొందవచ్చన్నారు. కార్యక్రమంలో ఏపీఓ సంధ్యా రాణి, జేఈ నారంనాయుడు, ఉపాధి హామీ సిబ్బం ది పాల్గొన్నారు.

ప్రతిష్ఠాత్మకంగా 'జగనన్నే మన భవిష్యత్తు'



ఇబ్రహింబాద్‌లో మాట్లాడుతున్న శ్రీరాములు

ఎచ్చెర్ల క్యాంపస్: జగనన్నే మన భవిష్యత్తు కార్యక్ర మాన్ని గ్రామస్థాయిలో ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిం చాలని ఎచ్చెర్ల మండల జేసీఎస్ కన్వీనర్ మూగి శ్రీరాములు అన్నారు. డి.మత్స్యలేశం, కొయ్యాం, భగీరథపురం, ధర్మవరం, పొన్నాడ, బొంతలకో డూరు, తమ్మినాయుడుపేట, పూడివలస ఇబ్రహిం బాద్ గ్రామాల్లో జగనన్నే మన భవిష్యత్తుపై నాయకులకు మంగళవారం అవగాహన కల్పిం చారు. ప్రతి ఇంటికీ గృహ సారథులు, సచివాలయ కన్వీనర్లు, వలంటీర్లు వెళ్లి ప్రభుత్వ పథకాల అమలు, పాలనను వివరించాలన్నారు. ప్రచార సామగ్రిని ఇంటింటికీ అందజేయాలన్నారు. కార్యక్ర మంలో వైఎస్సార్‌సీపీ నాయకులు జరుగుళ్ల శంకర రావు, సనపల నారాయణరావు, బల్లాడ జనార్దన రెడ్డి పాల్గొన్నారు.

గెలుపే లక్ష్యంగా పని చేయాలి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే కిరణ్‌కుమార్

రణస్థలం: గెలుపే లక్ష్యంగా వైఎస్సార్‌సీపీ యువనా యకులు, కార్యకర్తలు పని చేయాలని ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్ అన్నారు. మండల కేంద్రంలోని క్యాం పు కార్యాలయంలో జి.సిగడాం మండల యువ నాయకులతో మంగళవారం సమావేశం నిర్వహిం చారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. గ్రామాల్లో ఉన్న ప్రధాన సమస్యలు పరిష్కరించేలా చొరవ తీసుకోవాలన్నారు. పరిష్కారం కాని పక్షంలో తన దృష్టికి తీసుకురావాలన్నారు. గత ఎన్నికల మాదిరి గానే కార్యకర్తలు, నాయకులనే భేదాలు లేకుండా సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, సచివాలయ కార్యదర్శులతో సమన్వయం చేసుకుని వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని మళ్లీ తీసుకువచ్చేందుకు సైని కుల్లా పని చేయాలన్నారు. పార్టీ కోసం కష్టపడే ప్రతి కార్యకర్తను గుర్తించి సముచిత స్థానం కల్పిస్తామ న్నారు. జగనన్న ప్రభుత్వం ప్రజా ప్రభుత్వమనే విషయాన్ని ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలన్నారు. అభివృద్ధి, సంక్షేమం నుంచి ప్రజల దృష్టి మరలిం చేందుకు టీడీపీ నాయకులు కుట్రరాజకీయాలు చేస్తున్నారని... అటువంటి విమర్శలను పక్కా ఆధా రాలతో తిప్పికొట్టాలన్నారు. సమావేశంలో వడిన మహేష్, చందక సతీష్, భూపతి సురేష్, బాలి రమే ష్, తొత్తడి రామారావు, మక్కా సాయితేజ, కం దిసాయి, పలిశెట్టి కిశోర్, ఆదిత్య వర్మ, ముగ్గు శ్రీను, అలుపన శ్రీను, గేదెల విష్ణు, ఈసర్ల తవిటిరాజు, బత్తుల దిలీప్, తొత్తడి పవన్ పాల్గొన్నారు.

కంప్యూటర్ ఇంటర్నల్ ఫెస్ట్ పోస్టర్ ఆవిష్కరణ



పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న కళాశాల ప్రతినిధులు

శ్రీకాకుళం న్యూకాలనీ: శ్రీకాకుళం నగరంలోని ఎల్ఐసీ కార్యాలయం పక్కన ఉన్న కాకినాడ ఆదిత్య మహిళా డిగ్రీ కళాశాలలో ఈ నెల 16న కంప్యూటర్ విభాగం ఆధ్వర్యంలో జరగనున్న ఇంటర్నల్ ఫెస్ట్ అక్కి 2కె23 పోస్టర్‌ను కళాశాల డైరెక్టర్ బీఎస్ చక్రవ ర్తి, ప్రిన్సిపాల్ కె.శివశంకర్ మంగళవారం ఆవిష్క రించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థిలో సృజనాత్మకత వెలికితీసేందుకు ఇటువం టి కార్యక్రమాలు దోహదపడతాయని చెప్పారు. ఫెస్ట్‌లో విద్యార్థినులందరికి ఉపయోగపడే పోటీలు డీ కోడర్, మిన్ టాక్, టెక్ మానియ, టెక్ మోనో, టెక్ క్విజ్ నిర్వహిస్తున్నట్టు చెప్పారు. కార్యక్రమంలో కంప్యూటర్ విభాగాధిపతి ఎల్.ప్రసాదరావు, వైస్ ప్రిన్సిపాల్ డి.వెంకట అప్పారావు, కంప్యూటర్ లెక్చ రర్లు రామ్ కుమార్, హరిమానస, పవన్‌కుమార్ పాల్గొన్నారు.

ఆర్టీసీ కాంప్లెక్స్‌లో చలివేంద్రం ప్రారంభం



ప్రయాణికులకు మంచినీరు అందజేస్తున్న డీఎంలు

శ్రీకాకుళం అర్బన్: వేసవిలో దాహార్తిని తీర్చేవి చలి వేంద్రాలేనని ఆర్టీసీ శ్రీకాకుళం ఒకటి, రెండు డిపోల మేనేజర్లు కె.మాధవ్, కె.ఎస్.ఆర్ శర్మ అన్నారు. వేసవి నేపథ్యంలో ప్రయాణికుల సౌకర్యార్థం ఆర్టీసీ ఆధ్వర్యంలో బుధవారం శ్రీకాకుళం ఆర్టీసీ కాంప్లెక్స్ ఆవరణలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని డీఎంలు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ వడదెబ్బ తగలకుండా చలివేంద్రం ఎంత గానో ఉపయోగపడుతుందన్నారు. చలివేంద్రాన్ని ప్రయాణికులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్లు వి.ర మేష్, ఎ.గంగరాజు, ఎస్ఎం వి.శామ్యూల్, టీఐ–3 ఎల్.ఎస్.నాయుడు, ఆర్టీసీ పీఆర్ఓ కె.సుమన్ తదిత రులు పాల్గొన్నారు.

ఉపాధి పనులపై సమీక్ష



మాట్లాడుతున్న ఏపీడీ లోకేష్

ఎచ్చెర్ల: ఉపాధి హామీ పథకం ద్వారా వేతనదారు లందరికీ వంద పని దినాలు కల్పించాలని ఏపీడీ లోకేష్ అన్నారు. ఎచ్చెర్లలోని ఎన్ఆర్ఈజీఎస్ కార్యా లయంలో ఎచ్చెర్ల, లావేరు, రణస్థలం, జి.సిగడాం, ఆమదాలవలస, పొందూరు మండలాలకు చెందిన సిబ్బందితో మంళవారం సమావేశాన్ని నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 2023–24 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి వేతన దారులకు పని కల్పించేందుకు ప్రణాళికలు తయారు చేయాలన్నారు. అలాగే వేతనదారుకు రోజుకు రూ. 272 నుంచి రూ.257 గిట్టుబాట య్యేలా చూడాలన్నారు. ఏపీవోలు, టీఏలు, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

'మిషన్ వాత్సల్య' సద్వినియోగం చేసుకోవాలి



మాట్లాడుతున్న సనపల బాలకృష్ణ

ఎచ్చెర్ల: కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన మిషన్ వాత్స ల్య పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని బీజేపీ రాష్ట్ర కిసాన్ మోర్చ కార్యదర్శి సనపల బాలకృష్ణ అన్నారు. లింగాలపేట గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రాన్ని మంగళవారం సందర్శించారు. ఈ సం దర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఒంటరి, విడాకులు తీసుకున్న మహిళ, అనాథ మహిళల పిల్ల లకు కేంద్ర ప్రభుత్వం నెలకు రూ. 4 వేలు అందజే స్తోందన్నారు. నాయకులు పరినాయుడు, అప్పల నాయుడు ఉన్నారు.

బోర్లకు మరమ్మతులు



బోరును బాగు చేస్తున్న దృశ్యం

జి.సిగడాం: సంతవురిటి గ్రామంలోని దళితవా డలో పాడైన బోర్లకు మంగళవారం మరమ్మ తులు చేపటాటరు. పంచాయతీ సర్పంచ్ బుడారి లక్ష్మణరావు పనులను పర్యవేక్షించారు. గ్రామంలో నీటి సమస్య లేకుండా చర్యలు తీసు కుంటున్నామన్నారు. పంచాయతీ కార్యదర్శి హిమబిందు పాల్గొన్నారు.

రామాలయం నిర్మాణానికి రూ. లక్ష విరాళం



విరాళం అందజేస్తున్న దృశ్యం

రణస్థలం: బంటుపల్లి పంచాయతీ పరిధి కం బాలపేటలో రామలయం నిర్మాణానికి కోష్ట మాజీ సర్పంచ్ పిషిని జగన్నాథంనాయుడు రూ. ఒక లక్ష విరాళం ప్రకటించారు. ఈ మొత్తాన్ని ఆలయ కమిటీ సభ్యులకు మంగ ళవారం అందజేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు పాశపు శ్రీనివాసరావు, కొం పెల్ల అప్పారావు, ముంగం చిన్నారావు, సురేష్ ఉన్నారు.

ముద్దాడలో ఆరోగ్య సర్వే



సర్వేలో పాల్గొన్న వైద్య బృందం

ఎచ్చెర్ల క్యాంపస్: జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వేలో భాగంగా ముద్దాడ గ్రామంలో మంగళ వారం ప్రతి ఇంట్లో కుటుంబ సభ్యుల ఆరోగ్య సర్వే నిర్వహించారు. పొన్నాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి ఎస్.శేషగిరిరావు సర్వేను పర్యవేక్షించారు. సర్పంచ్ ముద్దాడ శం కర్, మండల పరిషత్ ఉపాధ్యక్షురాలు బెండు ఆదిలక్ష్మి పాల్గొన్నారు.

ప్రాణానికి రక్ష హెల్మెట్



అవగాహన కల్పిస్తున్న ఎస్ఐ రామారావు

శ్రీకాకుళం క్రైమ్ : ద్విచక్రవాహనదారుని ప్రాణా నికి హెల్మెట్ రక్ష వంటిదని, ప్రతి ఒక్కరూ తప్ప నిసరిగా హెల్మెట్ వాడాలని ట్రాఫిక్ ఎస్ఐ రామారావు అన్నారు. నగరంలోని ఆర్టీసీ కాం ప్లెక్సు ఔట్ గేట్ సమీపంలో మంగళవారం ద్వి చక్రవాహనదారులకు హెల్మెట్ ఆవశ్యకతను వివరించారు. వాహనచోదకులు రహదారి భద్రతా నియమాలను కచ్చితంగా పాటించాల న్నారు.

సంక్షేమాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలి



బంటుపల్లిలో మాట్లాడుతున్న సాయికుమార్

రణస్థలం: పేదల సంక్షేమం కోసం ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న వివిధ పథ కాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని వైఎస్సా ర్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి పిన్నింటి సాయికు మార్ పార్టీ శ్రేణులకు సూచించారు. దేరసాం, కోష్ట, వల్లభరావుపేట, బంటుపల్లి, సంచాం, అర్జున వలస, వెల్చురాయి, కొండములగాం, జె.ఆర్.పురం గ్రామ సచివాలయ పరిధిలోని సచివాలయ కన్వీ నర్లు, గృహసారథులు, వలంటీర్లతో ఇంటి ఇంటికీ జగనన్నే మన భవిష్యత్తు ప్రచార కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటైన తరువాత సంక్షేమ పథకాల రూపంలో కోట్లాది రూపాయలను లబ్ధిదారుల అకౌంట్లలో పారదర్శకంగా వేశారనే విషయాన్ని ప్రజలకు తెలియజేయాలన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు టొంపల సీతారాం, నాయకులు మహంతి పెదరామినాయుడు, చిల్ల వెంకటరెడ్డి, పైడి శ్రీనివాసరావు, మైలపల్లి కామరాజు, గొర్లె అప్పలనర్సునాయుడు ఉన్నారు.

8 మంది గ్రామ వలంటీర్లకు నోటీసులు

ఎచ్చెర్ల క్యాంపస్: బడివానిపేట గ్రామ సచివాలయ పరిధిలోని ఎనిమిది మంది వలంటీర్లకు జిల్లా పం చాయతీ అధికారి రవికుమార్ ఆదేశాల మేరకు సం జాయిషీ నోటీసులు జారీ చేసినట్టు ఎంపీడీవో కుమార్ పట్నాయక్ మంగళవారం తెలిపారు. బడి వానిపేట సచివాలయ పరిధిలో గత నెల 29 నుం చి 31వ తేదీ వరకు 'గడప గడపకు మన ప్రభుత్వం ' కార్యక్రమం నిర్వహించారు. ఎచ్చెర్ల ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్ర మంలో మండలాధికారులు, గ్రామ సచివాలయ సిబ్బంది హాజరయ్యారు. అయితే స్థానిక సర్పంచ్ కారి చినతాతారావు హెచ్చరికలతో వలంటీర్లు మాత్రం పాల్గొనలేదు. ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా పనిచేయక పోవటంతో అల్లుపల్లి అప్పన్న, కారి లక్ష్మమ్మ, బడి రాంబాబు, కారి సీతమ్మ, బర్రి లక్ష్మణరావు, మాడుగుల ఆనం తరావు, వసుపల్లి దేవి, చీకటి జగ్గారావులకు సం జాయిషీ నోటీసులు ఇచ్చామన్నారు. వీరి వివ రణపై తదుపరి చర్యలను అధికారులు తీసుకో నున్నారు.

108 ఉద్యోగులకు సన్మానం



ఉద్యోగులను సన్మానిస్తున్న దృశ్యం

టెక్కలి రూరల్: హైరిస్క్ ప్రెగ్నెన్సీ పురిటి నొప్పు లతో బాధపడిన మందస మండలానికి చెందిన గిరి జన మహిళ దేవాకి నాయక్‌ను టెక్కలికి చెందిన 108 ఉద్యోగి హెచ్.జగదీశ్వరరావు(ఈఎంటీ), పైలట్ దుర్గారావులు 108 వాహనంలోనే అతికష్టంపై ప్రసవం చేయించి తల్లీబిడ్డల ప్రాణాలను కాపా డారు. ఈ నేపథ్యంలో మంగళవారం స్థానిక సమర సత సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో వీరిని సన్మానిం చారు. కార్యక్రమంలో ఫౌండేషన్ జిల్లా సహాయ కనీ వ్వనర్ కె.రాంప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

తాగునీటి ఎద్దడి నివారణకు కాల్‌సెంటర్లు



మాట్లాడుతున్న ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ ప్రసాద్

కంచిలి: రానున్న వేసవిలో తాగునీటి ఎద్దడి నివా రణకు, సమస్యలు పరిష్కరించేందుకు వీలుగా ప్రతి సచివాలయం పరిధిలో కాల్‌సెంటర్లను ఏర్పాటు చేయనున్నట్లు ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ పి.ఎల్.ఎన్.ప్ర సాద్ తెలిపారు. కంచిలి మండల పరిషత్ కార్యా లయ సమావేశ మందిరంలో ఎంపీడీఓ చల్లా శ్రీని వాసరెడ్డి అధ్యక్షతన సచివాలయ ఇంజినీరింగ్ అసి స్టెంట్లతో మంగళవారం సమావేశం నిర్వహించారు. కాల్ సెంటర్లకు వచ్చిన ఫిర్యాదులను త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు. జగనన్న ఇళ్ల వద్ద ఇంకుడు గుంతలు తప్పనిసరిగా నిర్మించాలన్నారు. సమావేశంలో హౌసింగ్ డీఈ వి.రామకృష్ణ, ఆర్ డబ్ల్యూఎస్ ఏఈ సి.సతీష్, హౌసింగ్ ఏఈ ఎ.అప్పా రావు పాల్గొన్నారు.